September 2016 సెప్టెంబర్ 2016

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Rights without duties*
*make anarchy*
*Duties without rights*
*make slavery*

\- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## అసోసియేట్ బ్యాంకుల విలీనాలు-సందేహాల నివృత్తి



హైదరాబాదు క్రెడిట్ సొసైటి 43వ వార్షిక సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో 29-9-2016 న జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎఐఎస్‌బిఐఎస్ఎఫ్ అధ్యక్షులు మరియు మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్.శర్మ, గౌరవ అతిథిగా మన యూనియన్ అధ్యక్షులు కా॥ ఎన్.రాధాకృష్ణన్ మరియు హెడ్‌క్వార్టర్స్, హైదరాబాద్ I &II మాడ్యూల్ సెంట్రల్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశం సొసైటి అధ్యక్షులు కా॥బి.ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. సొసైటి సభ్యులు అకాల మరణం చెందినపుడు వారి కుటుంబ సభ్యులకు రూ.10,000/- తక్షణ ఆర్థిక సహాయం, సొసైటి సభ్యులు రిటైర్ అవుతున్న సమయంలో 10 సంవత్సరముల పాటు సొసైటిలో సభ్యత్వం ఉన్న వారికి రూ॥7,500/- తదుపరి అదనంగా ప్రతి సంవత్సరానికి రూ.750/- ల ఇన్‌సెంటివ్‌ను, అదే విధంగా ఎక్స్ సర్వీస్‌మెన్ సభ్యులకు 25 సంవత్సరాల సభ్యత్వం లేకున్నా వారు రిటైర్ అవుతున్న సందర్భంలో రూ॥7,500/- ఇన్‌సెంటివ్‌ను అందజేయాలనే కీలక నిర్ణయాలు సభ్యుల హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.

మన ప్రియతమ ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్.శర్మ సభ్యులను ఉద్దేశించిన తన ప్రసంగంలో సొసైటీ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ముఖ్యంగా సభ్యులకు ఆర్థిక అవసరాలు తలెత్తినప్పుడు సొసైటి ఎలా ఉపయోగపడుతుందన్నది కొత్తగా గత 7-8 సంవత్సరాలలో చేరిన ఈతరం సభ్యులు తెలుసుకొనవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని తెలిపారు. ప్రధానంగా ఇన్సూరెన్స్, లోను సౌకర్యాలు సొసైటీలో సభ్యులుగా చేరిన వారికే వర్తిస్తాయి. కనుక ఉద్యోగులు లోను అవసరమైనప్పుడే మెంబరుగా చేరడం కాకుండా ముందునుండే సభ్యులయితే ఇన్సూరెన్స్ సౌకర్యం పొందే అవకాశం ఉంటుందని తెలియచేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 1.06 కోట్లు లాభం గడించే విధంగా పనిచేసిన సొసైటి పాలకమండలిని అభినందించారు. హైదరాబాద్ సొసైటి మరియు యూనియన్ సంయుక్తంగా హైదరాబాద్‌లో నిర్మించుకున్న గెస్ట్ హౌస్ ప్రారంభోత్సవం చేసుకున్నామని, ఇది సభ్యుల సౌకర్యార్థం అందుబాటులోనికి వచ్చిందని తెలియజేస్తూ ఈ గెస్ట్ హౌస్‌ని సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

తదుపరి ప్రధాన కార్యదర్శి బ్యాంకుల విలీనాల గురించి ప్రస్తావిస్తూ తొందరలో 5 అసోసియేట్ బ్యాంకులు మన బ్యాంకులో విలీనం కాబోతున్నాయని, ఈ విలీనాలు మనకేమీ క్రొత్తకాదని, లోగడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ విలీనం అయ్యాయని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర యూనియన్ ఎన్‌సిబిఇకి అనుబంధంగా ఉండేదని అందువలన మన ఫెడరేషన్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి మనుకు వచ్చే అన్ని బెనిఫిట్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర సిబ్బందికి కూడ అందేటట్లు తగిన చర్యలు తీసుకొంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ యూనియన్ వేరే యూనియన్ కి అనుబంధంగా ఉన్నా మన ఫెడరేషన్ మనకు ఉన్న బెనిఫిట్స్ అన్నీ ఆ బ్యాంకు సిబ్బందికి కూడా వర్తించేటట్లు చేసి ఎటువంటి భేదభావం లేకుండా వారిని మన





యూనియన్‌లోకి సాదరంగా ఆహ్వానించి సభ్యులుగా చేర్చుకోవడం జరిగింది. ఆ అసోసియేట్ బ్యాంకులలోని సిబ్బంది ట్రాన్స్‌ఫర్ అప్లికేషన్లు చాలాకాలంగా అపరిష్కృతంగా పెండింగ్‌లో ఉన్న పరిస్థితులలో విలీనాల తరువాత ఫెడరేషన్ జోక్యంతో అతి కొద్దికాలంలోనే వారు కోరుకొన్న వారి సొంత ప్రదేశాలకు బదిలీల మీద వెళ్ళడం జరిగింది.

ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సిబ్బంది విలీనాల తరువాత మనం వారిని 2వ శ్రేణి ఉద్యోగులుగా పరిగణిస్తామని, భేదభావం చూపిస్తామన్న అపోహ వారిలో కల్పించడానికి ప్రయత్నం జరుగుతోందని, కాని ఇంతకు ముందు జరిగిన విలీనాలలో సిబ్బందికి అసౌకర్యం కలుగకుండా ఫెడరేషన్ ఎటువంటి చర్యలు చేపట్టిందో ఇప్పుడు కూడ ఆ విధంగానే చర్యలు చేపట్టుతుందని అన్నారు. ఈ కారణంగా ఎస్‌బిహెచ్ సిబ్బంది అభద్రతా భావాన్ని ఏర్పరచుకోవలసిన ఆవశ్యకత లేదని వివరించారు. తాను యుఎఫ్‌బియు రాష్ట్ర కన్వీనర్‌గా ఉన్నందున మన సభ్యులు అసోసియేట్ బ్యాంకులలో పనిచేసే వారి బంధువుల మరియు స్నేహితుల సమస్యలను తెలపడం జరుగుతుండేదని, ఆ సమస్యలను కూడా పరిష్కరించడానికి తగిన చర్యలు చేపట్టి అవి సఫలీకృతం కావడానికి తమవంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు.

తదుపరి ప్రధాన కార్యదర్శి మన సర్కిల్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ శాఖలు అవి ఉన్న ప్రాంతాలు వాటిలో పనిచేస్తున్న సిబ్బంది మొదలగు వివరాలను, విలీనం తరువాత ఒకే ప్రదేశంలో వారి శాఖ మన శాఖ ఉంటే వాటిని ఎలా పరిగణిస్తారు అనే విషయాలను విపులంగా విశదీకరించారు.

విలీనం తరువాత అసోసియేట్ బ్యాంకుల సిబ్బంది పదవీ విరమణ తరువాత అందుకొనే పెన్షన్, గ్రాట్యూటి మొత్తాలలో ఎటువంటి వ్యత్యాసం ఉండబోదని, ప్రావిడెంట్ ఫండ్ మెంబర్ కాంట్రిబ్యూషన్‌కు బ్యాంక్ కాంట్రిబ్యూషన్ అదనంగా రావటం వలన వారికి ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలిపారు.

కెరీర్ ప్రోగ్రెషన్ గురించి మాట్లాడుతూ మన బ్యాంకులో ఉన్న స్కీమ్ ప్రయోజనం లేనిదని అసోసియేట్ బ్యాంకులలో దుష్ప్రచారం జరుగుతోందని, అది నిజం కాదని తెలియచేస్తూ, మన బ్యాంకులో ప్రమోషన్‌తో పాటు ఎక్కడ పోస్టింగ్ ఇచ్చారో తెలిసిన తరువాతనే ఉద్యోగి దానికి అంగీకారం తెలుపుతారని బెనిఫిట్ కావాలనుకున్నవారే అంగీకరిస్తున్నారని తెలియచేశారు. అసోసియేట్ బ్యాంకుల విలీనం తరువాత మన స్కీమ్ వారికి కూడ వర్తింప చేయాలని ఫెడరేషన్ ఆడుగుతోంది కనుక వారికి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.

విలీనాల వలన సిబ్బంది ఎక్కువ అవుతారని అందువలన రిడిప్లాయ్‌మెంట్ చేస్తారు అనే వార్తలు ఉన్నాయని, అదే విధంగా రానున్న రెండేళ్ళలో 26,000 మంది ఉద్యోగులు రిటైర్ అవుతారని అందువలన రీడిప్లాయ్‌మెంట్ అనేది అపోహ మాత్రమే అనే వార్తలు కూడా ప్రచారంలో ఉన్నామని తెలియచేశారు. అలాగే కొన్ని శాఖలను మూసివేయడం జరుగుతుందనే అపోహలు కూడా ఉన్నాయని, మరీ ప్రక్క పక్కనే ఉన్న, క్రింద పైన ఉన్న శాఖలను మాత్రమే విలీనం చేసే అవకాశంవుందని మరియు ఆయాశాఖలలోని ఉద్యోగులను సాధ్యమైనంతవరకు ఆ సెంటర్‌లోనే సర్దుబాటు చేస్తారని ఎట్టి పరిస్థితిలలోను బ్రాంచ్ లైసెన్సులను రద్దు చేసుకొవడం జరగదని అందువలన అసోసియేట్ బ్యాంకు సిబ్బంది ఎటువంటి భయభ్రాంతులకులోను కావలసిన అవసరం లేదని తెలిపారు. ఈ నెల 14వ తేదీన కార్పొరేట్ సెంటర్‌లో యాజమాన్యంతో సమావేశం జరిగిందని ఈ సమావేశంలో ఎస్‌బిఐ స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షునిగా మన ప్రధాన కార్యదర్శి మరియు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥సంజీవ్ బండ్లిష్ పాల్గొని విలీనాలపై చర్చించడం జరిగిందని, షెడ్యూలు ప్రకారం అన్నీ జరిగితే డిసెంబరు చివరి వరకు విలీనాలు పూర్తయ్యే అవకాశముందని ప్రధాన కార్యదర్శి తెలిపారు.

ప్రభుత్వం 11వ వేతన సవరణ 2017 నవంబరు నుండి అమలులోనికి రావాలనే ఉద్దేశ్యంతో బ్యాంకు యాజమాన్యాలను, ఐ.బి.ఎను అందులకు కావలసిన తగిన చర్యలను త్వరలో పూర్తి చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌సిబిఇ తరపున మన డిమాండ్లను అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని



పగ తీరితే అప్పటికి తృప్తి - ఓర్పు ఎప్పటికీ తృప్తి.




తెలుపుతూ వేతవ సవరణ మొత్తం 2016-17 ఆర్థిక సంవత్సర గణాంకాల ఆధారంగా నిర్ణయించడం జరుగుతుందని, 11వ వేతన సవరణలో ఎంతమేర వేతన వృద్ధి ఉంటుంది అన్న అంశం చర్చల ద్వారా అన్ని అంశాలను పరిగణనలోనికి తీసుకొని నిర్ణయించడం జరుగుతందని తెలిపారు.

తదుపరి కా॥శర్మ జూలై 29న జరిగిన సమ్మె, దానితో ముడిపడిన అంశాలు, రికేపిటలైజేషన్ క్రింద ప్రభుత్వం బ్యాంకులకు అందించే నిధులు, అస్సెట్ రికవరీ కంపెనీలు, ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్‌లు, ప్రభుత్వం చేపడుతున్న లేబర్ రిఫామ్స్, బ్యాంకులో నూతన రిక్రూట్‌మెంట్, స్టేట్ బ్యాంక్ సిబ్బంది మెడికల్ ఇన్సూరెన్స్ మొదలగు అంశాలపై సభ్యులకు విపులంగా వివరించారు.

మన యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేదని, మనది నాన్ పొలిటికల్ యూనియన్ అని, యూనియన్ సభ్యులే యూనియన్ నాయకత్వానికి అర్హులని, బ్యాంకు నుండి పదవీ విరమణ చేసిన వారు నాయకత్వంలో కొనసాగరని తెలిపారు. మన యూనియన్‌కు పటిష్టమైన నాయకత్వం ఉందని, నాయకులందరు నియమ నిబద్ధతతో వ్యవహరిస్తారని సభ్యుల సమస్యలపై తక్షణమే స్పందించి వాటిని వీలయినంత తక్కువ సమయంలో నివృత్తి చేయడానికి అన్ని విధాలా కృషి చేస్తారని తెలుపుతూ ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని క్రొత్తగా వచ్చే వారికి మన యూనియన్ గురించి తెలియచేయవలసిన బాధ్యత మన సభ్యులమీద ఉందని తెలిపారు.

చివరగా మన సభ్యులు విలీనాల మీద అసోసియేట్ బ్యాంకు సిబ్బందికి వచ్చే సందేహాలను సమర్థవంతంగా నివృత్తి చేయాలనే ముఖ్య ఉద్దేశంతోనే సభను ఏర్పాటు చేసారని, సభ్యులు అప్రమత్తతతో మెలగి విలీనాలు జరిగిన తరువాత క్రొత్తగా వచ్చిన సిబ్బందికి సహకరిస్తూ వారిని మన యూనియన్ సభ్యులుగా చేయడంలో అందరి సహకారం కావాలని కా॥శర్మ ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో మన యూనియన్ అధ్యక్షులు కా॥ఎస్.రాధాకృష్ణన్ సొసైటి 2015-16 సంవత్సరంలో 1.06 కోట్ల లాభం ఆర్జించిందని తెలుపుతూ సొసైటి సభ్యుల సభ్యత్వం పెరగడానికి తగిన చర్యలు తీసుకోవాలని కూడ సూచించారు. ఈ సందర్భంగా ఆయన అసోసియేట్ బ్యాంకుల విలీనాల గురించి ప్రస్తావిస్తూ 5 అసోసియేట్ బ్యాంకులు మరియు భారతీయ మహిళా బ్యాంకు భారతీయ స్టేట్ బ్యాంకులో త్వరలో విలీనమవుతాయని, ఆ బ్యాంకుల సిబ్బందికి విలీనాల తరువాత లభించబోయే ప్రయోజనాలు, సౌకర్యాల మీద చాలా సందేహాలు, అపోహలు ఉన్నాయని తెలుపుతూ ముఖ్యంగా మన సర్కిల్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ విలీనమవుతున్న పరిస్థితులలో వారి సిబ్బందికి కలిగిన సందేహాలను నివృత్తి చేయవలసిన ఆవశ్యకత మన యూనియన్ సభ్యుల మీద చాలా ఉందని తెలిపారు. ముఖ్యంగా అసోసియేట్ బ్యాంకు ఉద్యోగులకు రిటైర్ అయిన తరువాత అందుకొనే గ్రాట్యుటీ, పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్ పై ఉద్యోగులకు సందేహాలు ఉన్నాయని, కానీ విలీనాల తరువాత టర్మినల్ బెనిఫిట్స్ ఎక్కువ మొత్తంలో వారికి అందుతాయని వివరించారు. అసోసియేట్ బ్యాంక్, మన బ్యాంక్‌లలోని అవార్డు ఉద్యోగులకు ఒకే మొత్తంలో గ్రాట్యుటీ, పెన్షన్ అందుతాయని తెలిపారు. కాని పెన్షన్ కమ్యూటేషన్ విషయంలో మాత్రం అసోసియేట్ బ్యాంక్ అవార్డు ఉద్యోగులకు 9.81 ఫేక్టర్‌తో లెక్కిస్తారని, మన బ్యాంకులో 6.6 ఫేక్టర్‌తో లెక్కిస్తారని, అందువలన పెన్షన్ కమ్యూటేషన్‌లో వ్యత్యాసం ఉంటుందని తెలుపుతూ, భారతీయ స్టేట్ బ్యాంక్ ఉద్యోగులకు మూడవ టర్మినల్ బెనిఫిట్ క్రింద ఉద్యోగి ప్రావిడెంట్ ఫండ్ కాంట్రిబ్యూషన్‌తో పాటు అదనంగా సరిసమానమైన బ్యాంక్ కాంట్రిబ్యూషన్ కూడ అందుతుందని తెలిపారు. ఆవిధంగా అసోసియేట్ బ్యాంకు ఉద్యోగుల కమ్యూటేషన్‌లో వ్యతాసానికన్నా మన బ్యాంకులో ప్రావిడెంట్ ఫండ్ మీద అందే బ్యాంక్ కాంట్రిబ్యూషన్ మొత్తం చాలా అధికమని, ఇందువలన విలీనాల తరువాత అసోసియేట్ బ్యాంకు అవార్డు ఉద్యోగులు ఆర్థికంగా లబ్దిపొందుతారని తెలియజేస్తూ వారికి మన బ్యాంకులో విలీనమవడంలో ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని తెలియజేసారు. 1995, 2000, 2005, 2010 మరియు 2015లలో వేతన సవరణ ఒప్పందాలు జరిగాయని అదే రీతిలో కొనసాగితే 11వ వేతన సవరణ సం॥2020లో జరిగే అవకాశం ఉందని కాని ఈసారి ప్రభుత్వం మరియు IBA చాలా ముందుగానే మన డిమాండ్లను తెలుపవలసిందిగా కోరడం జరిగిందన్నారు. 7వ పే కమీషన్ మాదిరిగా అతి తక్కువ సమయంలో 11వ వేతన సవరణ సాధించాలని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో హెడ్ క్వార్టర్స్ వైస్ ప్రెసిడెంట్ కా॥కె.యస్.రవీంద్రనాథ్, డి.జి.ఎస్. కా॥పి.భాస్కరరావు, హైదరాబాద్ మాడ్యూల్ 1 వైస్ ప్రెసిడెంట్ కా॥రాధేశ్యామ్, డి.జి.ఎస్ కా॥ఆర్.శ్రీరామ్, హైదరాబాద్ మాడ్యూల్-2 వైస్ ప్రెసిడెంట్ కా॥కె. జగన్నాథరావు సభ్యులనుద్దేశించి ప్రసంగించి వారికి తమ శుభాకాంక్షలు అందించారు.

## సభలు-సమావేశాలు




### తిరుపతి స్థానిక యూనిట్‌ల సమావేశం

మన యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్.శర్మ తిరుపతిలో సెప్టెంబర్ 2న జరిగిన స్థానిక యూనిట్ సభ్యుల సమావేశంలో సభ్యులు వ్యక్తపరచిన వివిధ సందేహాలను నివృత్తి చేశారు. తదుపరి సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యంగా బ్యాంక్ మెర్జర్స్ మీద సభ్యులకు విపులీకరిస్తూ వాటివలన కలిగే పర్యవసానాలను విశదీకరించారు. బ్యాంకుల విలీనం తరువాత కూడా సభ్యులందరు ఇదే ఐక్యమత్యంతో మెలగాలని, తోటి సభ్యులను కలుపుకొని ఈ యూనియన్ ఖ్యాతిని మరింతగా వ్యాపింపజేయాలని సభ్యులను కోరారు. కొత్తగా చేరబోయే సభ్యులకు కెరీర్ ప్రొగ్రెషన్ స్కీమ్, పెన్షన్, గ్రాట్యూటీ, ప్రావిడెంట్ ఫండ్‌ల గురించి వివరంగా తెలిపి వారిలో ఉన్న సందేహాలను తొలగించి వారిని మనలో కలుపుకొని పోవాల్సిన బాధ్యత ఈ యూనియన్ ప్రతి సభ్యునికి ఉందని తెలిపారు.

ఫెడరేషన్ అధ్యక్షునిగా మరియు మరొకసారి యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తరువాత మొదటిసారిగా తిరుపతికి రావడం ఆనందంగా ఉన్నదని అందులో భాగంగా ఈ సమావేశంలో పాల్గొని సభ్యులను ఉద్దేశించి ప్రసంగించడం సంతోషంగా ఉందని తెలిపారు.

మెడికల్ ఇన్సూరెన్స్ స్కీమ్ గురించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఇప్పటికి ఈ స్కీమ్ ఇతర బ్యాంకులలో ఉందని



మన బ్యాంకులో కూడా దీని మీద చర్చలు జరుగుతున్నాయని త్వరలో ఇవి ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని తెలిపారు.

ఈ సమావేశంలో తిరుపతి మాడ్యూలు ఉపాధ్యక్షులు కా॥వి.వెంకటేశ్వర్లు, డి.జి.యస్.కా॥ఎల్.చంద్రశేఖర్, ఎ.జి.ఎస్‌లు కా॥యస్.కిరణ్‌కుమార్ రెడ్డి, కా॥కె.వి.యస్.యన్.మూర్తి, కా॥కె.గిరిధర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కా॥టి.బాబు, రీజనల్ సెక్రటరీ కా॥వి.వి.ప్రసాద్ తిరుపతి స్థానిక యూనిట్ లోకల్ సెక్రటరీలు, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొని సభను విజయవంతం చేసారు.

---

## ముంబయి అతిథి గృహము




ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ ముంబయి సర్కిల్ మరియు యం.ఎస్.పటేల్ సొసైటీ వారు సంయుక్తంగా ముంబయిలో ఎస్‌బిఐ ఉద్యోగుల అవసరార్థము ఒక అతిథి గృహాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారు. ఆగష్టు 1 న మన ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్.శర్మ మరియు ప్రధాన కార్యదర్శి కా॥సంజీవ్ బండ్లిష్‌లు ఈ అతిథి గృహాన్ని ప్రారంభించారు. ప్రధానంగా అనారోగ్య సమస్యలతో చికిత్స నిమిత్తం ముంబాయికి వచ్చే వారికోసం ముంబయిలోని వడాలా ప్రాంతంలో ఈ అతిథి గృహం ఏర్పరచబడింది. ఒక్కో గదిలో ముగ్గురు నుంచి నలుగురు సౌకర్యవంతంగా ఉండేటట్లు ఏర్పాటు చేయబడింది. ఈ అతిథి గృహంలో 10 గదుల సదుపాయం అందుబాటులో వుంటుంది. ఈ అతిథి గృహన్ని వినియోగించుకోవాలనుకొనే సభ్యులు మన యూనియన్ హెడ్‌క్వార్టర్స్‌ను పూర్తి వివరములతో సంప్రదించవలసినరిగా సూచిస్తున్నాము.



మనుషులను గాయపరచదం ఎంత తప్పో, మనసులను గాయపరచడం కూడా అలాంటి తప్పే.

## కా॥ కె.శ్రీనివాసుడు యూనియన్ హెడ్‌క్వార్టర్స్ ఉపప్రధాన కార్యదర్శి పదవీ విరమణ సభ







మన యూనియన్ హెడ్‌క్వార్టర్స్ ఉప ప్రధాన కార్యదర్శి కా॥కె.శ్రీనివాసుడు ఆగష్టు 31న బ్యాంకు సర్వీస్ నుండి రిటైర్ అయిన సందర్భంగా ఆయనకు సెప్టెంబరు 1న సన్మాన కార్యక్రమం హైదరాబాద్ ఎల్.హెచ్.ఒ ప్రాంగణంలో నిర్వహించారు.

కా॥శ్రీనివాసుడు బ్యాంకులో 3 జూన్ 1982న వరంగల్ జిల్లా మహబూబాబాద్ ఎడిబిలో క్లర్కు కమ్ క్యాషియర్‌గా చేరారు. ఆ తరువాత వరంగల్‌లో బట్టల బజారు, హన్మకొండ శాఖలలో, హైదరాబాద్‌లో చిరాగ్ ఆలీ లేన్ బ్రాంచి, లోకల్ హెడ్ ఆఫీసు, హైదరాబాద్ మెయిన్ బ్రాంచి, ఎన్ఆర్ఐ బ్రాంచి, కమర్షియల్ బ్రాంచి, సికిందరాబాద్ బ్రాంచ్‌లలో పనిచేసి హైదరాబాద్ ఎ.ఒ.నుంచి ఛీఫ్ అసోసియేట్‌గా రిటైర్ అయ్యారు.

కా॥శ్రీనివాసుడు బ్యాంకులో చేరిన మొదటి నుంచి యూనియన్ అంటే ఆసక్తి కనబరిచి యూనియన్ కార్యక్రమాలలో శ్రద్ధగా పాలుపంచుకొనేవారు. ఆయన ఎల్‌హెచ్‌ఒలో ముఖ్యమైన ప్రావిడెంట్ ఫండ్ డిపార్టుమెంటులో పనిచేసి సభ్యులకు మంచి సేవలను అందించి అందరి మన్నలను పొందారు.

కా॥శ్రీనివాసుడు చాలా సందర్భాలలో మన యూనియన్ జనరల్ బాడీ మీటింగులలో ఎలక్షన్ అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేవారు. అలాగే పలుమార్లు మన క్రెడిట్ సొసైటి ఎలక్షన్‌లలోను ఎలక్షన్ అధికారిగా తన పాత్రను సమర్థవంతంగా చేపట్టి క్లిష్టమయిన ఎన్నికలను కూడా సజావుగా జరిగేటట్లు చూసారు. ఆయన మన యూనియన్‌లో కార్యవర్గంలో మొదట హైదరాబాద్ రీజనల్ సెక్రటరీగా తరువాత హైదరాబాద్ మాడ్యూలు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా తన విధులను సమర్థవంతంగా నిర్వహించి, చివరగా హెడ్ క్వార్టర్సు డిప్యూటీ జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తూ బ్యాంకు నుండి రిటైర్ అయ్యారు.

కా॥శ్రీనివాసుడు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మన యూనియన్ జనరల్ సెక్రటరీ, ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ, మన యూనియన్ అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్ మరియు హెడ్‌క్వార్టర్సు, హైదరాబాద్, 1 & 2 రీజనల్ ఆఫీస్ కార్యవర్గ సభ్యులు పాల్గొని ఆయన యూనియన్‌కు మరియు సభ్యులకు చేసిన సేవలను కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు.

తదుపరి కా॥శ్రీనివాసుడు సభను ఉద్దేశించి మాట్లాడుతూ తన విధి నిర్వహణలో సహకరించిన కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సభలో పాల్గొన్న యూనియన్ కార్యవర్గ సభ్యులు, జంట నగరాల లోకల్ సెక్రటరీలు, సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించి, ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# దేశ ఆర్థిక ప్రగతి – బ్యాంక్ విలీనాలు

గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు మన దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి రేటు వేగం పుంజుకోడానికి మార్గం సుగమం చేస్తున్నాయనే చెప్పవచ్చు. జాతీయ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన మౌలిక వ్యవస్థాపక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ వ్యవస్థాపక ప్రాజెక్టులకు రుణసదుపాయం అందించడంలో ముందుండే ప్రభుత్వరంగ బ్యాంకులు మాత్రం మొండిబకాయిలు సమస్యను పరిష్కరించుకోలేక సతమతమవుతున్నాయి. కొత్తగా వ్యవస్థాపక ప్రాజెక్టులకు రుణసదుపాయం కల్పించడానికి అవి సాహసించలేక పోతున్నాయన్నది కాదనడానికి వీలులేని వాస్తవం. ప్రభుత్వరంగ బ్యాంకుల నడ్డి విరుస్తున్న మొండి బకాయిల భారాన్ని ఏదో ఒక విధంగా తగ్గించకపోతే అది దేశ ఆర్థిక ప్రగతికే గుదిబండగా తయారయ్యే ప్రమాదముంది.

ఏదైనా వాణిజ్య సంస్థ పరిమాణాన్ని పెంచడం ద్వారా భారీస్థాయి ఉత్పత్తి సాధించి నిర్వహణా ఖర్చులు తగ్గించుకుని ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చని అలాంటి ప్రయోజనాలు బ్యాంకింగ్ రంగానికి కూడా లభించాలంటే బ్యాంకుల విలీనం ద్వారా జాతీయస్థాయిలో నాలుగైదు పెద్ద బ్యాంకులు ఏర్పాటు చేయడం అత్యవసరమనీ ప్రభుత్వం భావిస్తోంది. 2015 జనవరిలో 'జ్ఞానసంగమ్' పేరుతో జరిగిన బ్యాంక్ ఉన్నతాధికారుల సదస్సులో ప్రభుత్వాధికారులు బ్యాంక్‌ల విలీన ప్రతిపాదనను ప్రస్తావించినప్పుడు బ్యాంక్ యాజమాన్యాలు ఏకగ్రీవంగా అసమ్మతి వ్యక్తం చేశాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన రెండవ 'జ్ఞానసంగమ్'లో బ్యాంక్‌ల విలీనం జరగాలా? వద్దా? అన్న విషయం మీద కాకుండా విలీన ప్రక్రియను ఎలా అమలు చేయాలన్న విషయం మీదే చర్చ కొనసాగింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాల గురించి ప్రభుత్వం తన అభిప్రాయాన్ని విస్పష్టంగా తెలియజెయ్యడంతో బ్యాంకుల విలీనానికి మార్గం సుగమమైంది. జాతీయ ప్రాముఖ్యత కల్గిన ఇలాంటి విషయాల్లో ప్రభుత్వం మరింత లోతైన పరిశీలన, పరిశోధన జరిపిన తరువాత తుది నిర్ణయానికి వచ్చి ఉంటే బాగుండేదనే అభిప్రాయంవుంది.

విలీన ప్రక్రియ ద్వారా భారీ స్థాయి బ్యాంకులను ఏర్పాటు చేస్తే ఖాతాదారుల సేవ దెబ్బ తినే ప్రమాదముందనీ మరీ ముఖ్యంగా చిన్న, మధ్య తరహా ఖాతాదారులు ప్రాధాన్యత కోల్పొతారన్న వాదనా వినిపిస్తోంది. బ్యాంకులు పరిమాణంలో విస్తరించే కొద్దీ వాటి కార్యకలాపాలు యాంత్రికంగా మారిపోతాయనేది అనుభవంలో రుజువైన సత్యం. వాణిజ్య బ్యాంకుల నిర్లక్ష్యానికి గురైన రంగాలకు సేవలందిస్తున్నందువల్లే బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, మైక్రోఫైనాన్స్ కంపెనీలు మనుగడ కొనసాగించగలుగుతున్నాయి.

ఈ సందర్భంలో యూరప్, అమెరికా బ్యాంకింగ్ రంగాల స్వరూప స్వభావాల్లో ఉన్న వ్యత్యాసాన్ని కూడా గమనించవలసి ఉంది. భారీస్థాయి బ్యాంకులే పూర్తి అధిపత్యం చెలాయిస్తున్న యూరప్ దేశాల్లో బ్యాకింగ్ రంగంలో సంక్షోభం తలెత్తినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థే స్తంభించిపోయింది. భారీ బ్యాంకులతో పాటు చిన్న, మధ్యతరహా బ్యాంకులు కూడా గణనీయమైన స్థాయిలో కార్యకలాపాలని కొనసాగిస్తున్న అమెరికాలో పెద్ద బ్యాంకులు చతికలపడినా దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలకుండా కొంతమేరకైనా నిలదొక్కుకో గలిగింది.

కొత్తగా పరిశ్రమలు స్థాపించి, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా సంపదను సృష్టించే కొత్తతరం పారిశ్రామిక వేత్తలకు అవకాశాలు కల్పించి ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని శీఘ్రగతిలో పురోగమింపజేయాలని ప్రధానమంత్రి చేస్తున్న కృషి ప్రశంసనీయమే. అయితే కొత్త పరిశ్రమలు స్థాపనలో ఎక్కువభాగం గ్రామీణ ప్రాంతాల్లోనే ఏర్పాటౌతాయి. వాటి సంస్థాపకులు కూడా ఆ కింది స్థాయి నుంచి వచ్చిన వారే అయి ఉంటారు. వారికి కేవలం రుణసదుపాయం కల్పించడమే కాకుండా చేయి పట్టుకుని ముందుకు నడిపించవలసి ఉంటుంది. భారీ బ్యాంకులు కొత్తతరం వ్యవస్థాపకులతో అలాంటి సంబంధ బాంధవ్యాలను కొనసాగించడం కష్టతరం. దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే వేగం పుంజుకుంటున్న ప్రస్తుత సమయంలో కొత్తతరం పారిశ్రామిక సంస్థాపకులను నిర్లక్ష్యం చేయడం ఏ మాత్రం వాంఛనీయం కాదు.

భవిష్యత్తులో ఎప్పుడైనా ఆర్థిక సంక్షోభ పరిస్థితులు తలెత్తితే భారీ బ్యాంకులు ఎంత మేరకు నిలదొక్కుకోగలుగుతాయి అన్న విషయం మీద కూడా ప్రభుత్వం అధ్యయనం జరిపితే బాగుండేది. 2008 సం॥నాటి ప్రపంచ ఆర్థిక సంక్షోభం మన స్మృతిపథంలో ఇంకా తాజాగానే నిలిచి వుంది. వైఫల్యం చెందడానికి ఏ మాత్రం అవకాశం లేదని అందరూ భావించిన అతి పెద్ద బ్యాంకులు ఆ సంక్షోభంలో ఎలా పేకమేడల్లా కుప్పకూలిపోయాయో మనమందరం గమనించాము. ఈ పూర్వరంగాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశీలిస్తే 27 ప్రభుత్వరంగ బ్యాంకులు, ఇతర పెద్ద, చిన్న ప్రయివేటు బ్యాంకులు కలగలిసిన మనదేశ ప్రస్తుత బ్యాంకింగ్ వ్యవస్థ సంక్షోభ పరిస్థితులను తట్టుకొని నిలబడడానికి అవసరమైన సామర్థ్యాన్ని కలిగి ఉందనే చెప్పవచ్చు. ఇప్పటికే మన మొత్తం బ్యాంకింగ్ ఆస్తుల్లో ప్రభుత్వరంగ బ్యాంకుల వాటా 3/4 వంతుల దాకా ఉంది. ప్రభుత్వరంగ బ్యాంకుల సంఖ్యను మరింతగా తగ్గించడమంటే మితిమీరిన కేంద్రీకరణను ప్రోత్సహించినట్లే అవుతుంది. విలీనాల ద్వారా సృష్టించిన భారీ బ్యాంకులు ఆర్థిక సంక్షోభంలో చిక్కితే మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థే స్తంభించే ప్రమాదాన్ని విస్మరించకూడదు. కాబట్టి ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పుడున్న బ్యాంకులను మరింత సమర్థవంతంగా నిర్వహించడం మీద దృష్టి కేంద్రీకరించడం శ్రేయస్కరం.

(ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యంతో)

ఇతరుల నుంచి నీవు కోరుకొనే మర్యాదే ఇతరులకు అందజేయి.

## QUENCH YOUR THIRST WITH THESE HYDRATING FOODS

The only way to beat the horrid heat is by keeping yourself hydrated. Water, tea, coffee, fresh fruit juice and even food, just keep them coming. Because we all know what happens if we don't get enough water.

Our body is made up of about 60 percent water which is why it is essential to our body's day-to-day functioning. When we sweat, we lose essential salts like sodium, potassium and chloride, which are responsible for the body's cell-to-cell communication and muscle operation. And not drinking enough water could cause muscle cramps, droopy skin, the inability to focus, dizziness, fatigue and even mood swings.

As the temperature spikes, so does your body's need for water. And to prevent yourself from being dehydrated you need to focus a bit more on what you drink or in this case, eat. Experts suggest that food is also a good source of water. According to fitness expert and nutritionist, one should drink plenty of water in the summers. But solid food also provides a surprising amount of water which can balance water level in your body.

Here's a list of foods you should be sure to throw into your shopping cart. They'll keep you feeling hydrated, energized and give you great, glowing and healthy skin.

**1. Lettuce** - Lettuce probably has the highest water content, close to 95 percent! It is also rich in protein, is devoid of fat and is low on calories. In addition to all of that, it contains Omega 3, a whole lot of fiber and calcium. The other vegetables that come close to this kind of water content are cucumbers. How do you think they came up with the phrase, 'cool as a cucumber'? No matter what the temperature is outside, the temperature of the cucumber remains low because of its high water content.

In India, you'll usually find iceberg lettuce in big bundles that are light green, sometimes even fluorescent in colour. They can come as cheap as Rs.20 for a bundle if you buy them from a wholesale market, but be sure to consume them within 2 days of purchase as they tend to go bad quickly. Especially in the summer heat.

**2. Broccoli** - It is sweet, juicy and packed with almost 89 percent water content. Broccoli is one of those vegetables that's always been considered a superfood and for good reason. It can boost your immune system, prevent cancer, prevent osteoarthritis, promote heart health and is very good for your eyes. It is also extremely rich in vitamin C which builds collagen. This helps heal wounds faster. Broccoli also has anti-inflammatory properties that can help fight summer allergies.

**3. Apple** - We know apples are rich in Vitamin C, A and E. They're also rich in phytonutrients that curb damage caused by free radicals and thereby prevent heart disease and diabetes. They're also part of a range of teeth whitening fruits. But did you also know that an apple is made of 86 percent water? It's high water content helps you stay healthy, energised and also lowers cholesterol.

**4. Yogurt** - Yogurt is creamy, silky, simple, made with live micro-organisms called 'pro-biotic', and packed with a string of health properties. It supports your immune system, helps with stomach acidity, constipation, lowers fat content and protects your body from infections. It is also one of the best things to have in the summer because it comes straight from the fridge and has around 85 percent water content. Lastly, yogurt is a great source of protein, vitamin B and calcium.

**5. Rice** - This one is probably the most unusual food on this list. But a very important one. Rice is rich in potassium, magnesium, iron, folate and fibre. Cooked rice has about 70 percent water and helps replenish the water lost from your body. And if you think eating too much white rice will make you fat, then switch to brown rice or red rice, both of which are equally delicious.

## e-CIRCULARS ISSUED DURING AUGUST - 2016

MASTER CIRCULAR: RBI DETECTION AND IMPOUNDING OF COUNTERFEIT NOTES
NBG/AGNYBKG-RBI/18/2016 - 17 DATED 6/8/2016

MASTER CIRCULAR : RBI FACILITY FOR EXCHANGE OF NOTES AND COINS
NBG/AGNYBKG-RBI/19/2016 - 17 DATED 6/8/2016

FACILITY FOR EXCHANGE OF SOILED /MUTILATED/ IMPERFECT NOTES
NBG/AGNYBKG-RBI/20/2016 - 17 DATED 6/8/2016

DEARNESS RELIEF PAYABLE TO BANK'S PENSIONERS FOR THE MONTHS AUGUST 2016 TO JANUARY 2017 AND DEARNESS RELIEF PAYABLE TO FAMILY PENSIONERS FOR THE MONTHS AUGUST 2016 TO JANUARY 2017
CDO/P&HRD-PM/52/2016 - 17 DATED 8/8/2016

SBI-SURABHI DEPOSIT SCHEME
NBG/TBU-LTP/5/2016 - 17 DATED 9/8/2016

PERSONAL BANKING ADVANCES WITHDRAWAL OF PRODUCTS
NBG/PBU/PL-PERLOANS/43/2016 - 17 DATED 11/8/2016

AGRI BUSINESS INTEREST SUBVENTION SCHEME : 2016-17
NBG/ABU/BP-INTT. SUB/5/2016 - 17 DATED 22/08/2016

STAFF:: MISCELLANEOUS PAYMENT OF DEARNESS ALLOWANCE FOR THE MONTHS OF AUGUST, SEPTEMBER & OCTOBER 2016
CDO/P&HRD-IR/53/2016 - 17 DATED 22/08/2016

STAFF : MISCELLANEOUS CONVEYANCE/VEHICLE LOAN SCHEME MODIFICATIONS
CDO/P&HRD-IR/55/2016 - 17 DATED 24/08/2016

USE OF LINCENSED SOFTWARE
IT/GLOBALIT-PE/11/2016 - 17 DATED 29/08/2016

CASH DEPOSIT MACHINES/RECYCLERS MODIFICATION: INCREASE IN PER TRANSACTION LIMIT TO RS. 2 LACS
NBG/AC-NBG-NBG/4/2016 - 17 DATED 30/08/2016

CASH DEPOSIT MACHINES/RECYCLERS INCREASING SCOPE OF TRANSACTIONS ENHANCEMENT OF FACILITY TO DEPOSIT IN PPF, RD& LOAN ACCOUNTS
NBG/AC-NBG-NBG/5/2016 - 17 DATED 30/08/2016

FAMILY FLOATER GROUP MEDICLAIM POLICY-'A' FOR SBI RETIREES FIXATION OF BASIC SUM INSURED
CDO/P&HRD-PPFG/59/2016 - 17 DATED 31/08/2016

STATE BANK OF INDIA EMPLOYEES' DEFINED CONTRIBUTION PENSION SCHEME (SBIEDCPS)
CDO/P&HRD-PPFG/60/2016 - 17 DATED 31/08/2016

## FASCINATING FACTS

- The first place in the world to allow women to vote New Zealand
- The first parachute jump from plane was in 1918 over France
- The first US coast to coast aeroplane flight occurred in 1911 and took 49 days
- The first paperback book was printed by Penguin Publishing in 1935
- Before 1863 the postal service in the US was free
- The first taxi service began in New York in 1907
- The elevator was invented in 1850
- The first toothbrush was invented in 1498
- Honey enters your blood stream within 20 minutes of being eaten
- You brain weights 2% of your body weight though uses 20% of all oxygen you breathe and 15% of the bodys blood supply



## BANK UPDATES

- It has been decided by the Appropriate Authority to change the periodicity of interest payment for all Savings Bank accounts from half yearly to quarterly intervals w.e.f. from FY 2016-17.
- There are many CIFs with all linked accounts closed, but CIF status still active. In order to address this problem, functionality of status changes from "Active to other statuses' has been moved to a new screen called Amend Customer Status (67400).
- As a part of Bank's policy for engaging Business Correspondents, it has been decided to engage our Bank's retired staff (Officers/ Associates) as individual Business Correspondents.
- With a view to enhancing the customer experience in retail loan delivery, it has been decided by the competent authority to rank RACPCs/RASMECs into different categories namely, Platinum, Gold, Silver and Bronze at quarterly intervals.



**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.